.... నిపుణ పేజీల్లో ....
- హిస్టరీకి సంబంధించి వంశావళి చార్టు అంటే?
- ఫుడ్ & న్యూట్రిషన్ బోర్డు ఎప్పుడు ఏర్పాటైంది?
- తొలి పోర్టబుల్ డిజాస్టర్ హాస్పిటల్ ఎక్కడున్నది?
- గ్లోబల్ మొబిలిటీ ఇండెక్స్ విడుదల చేసే సంస్థ?
- ఐపీసీ సెక్షన్-375 దేనికి సంబంధించింది?

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

- సుప్రీం బెంచ్‌కు ఎలక్టోరల్ బాండ్ల పిటిషన్లు
- మహారాష్ట్రలో కూలిన నిర్మాణంలోని ఫ్లైఓవర్
- ఐరన్‌బీమ్‌కు ఇజ్రాయెల్ సన్నాహాలు
- ఐపీఎస్ డైరెక్టర్ కేఎస్ జేమ్స్‌కు ఉద్వాసన
- జయప్రదపై నాన్‌బెయిలబుల్ వారంట్

-లోపలి పేజీల్లో..

మంగళవారం TUESDAY 17.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12 Pages: 12+16/12 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 113 ॥ వెల (Price) రూ.6.50 | తదియ


మంగళవారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 5-53. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: తదియ రాత్రి 1-27. నక్షత్రం: విశాఖ రాత్రి 8-31 వరకు. వర్జ్యం: రాత్రి 12-37 నుంచి రాత్రి 2-15 వరకు. రాహుకాలం: పగలు 2-56 నుంచి సాయంత్రం 4-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-47 నుంచి రాత్రి 11-36. అమృతకాలం: ఉదయం 11-22 నుంచి రాత్రి 1-02 వరకు. రవి తులా సంక్రమణం.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



సోమవారం జనగామలో జరిగిన బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనసందోహానికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



# కాంగ్రెస్‌ను విసిరేద్దాం

...బంగాళాఖాతంలోకి...

## ధరణి వద్దంటున్న ఆ పార్టీ ప్రమాదకారి.. 3 గంటలే కరెంటు అంటున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

## నా ప్రాణమున్నంత కాలం, పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ధరణి ఉంటది: సీఎం కేసీఆర్

- జీవించి ఉన్నంతకాలం సెక్యులర్ తెలంగాణే
- రాష్ట్రంలో దివ్యంగా దళితబంధు ఇస్తున్నం
- బీసీలకు లక్ష సాయం నిరంతర కార్యక్రమం
- అందర్నీ కడుపులో పెట్టుకొని చూస్తున్నం
- జనగామలో నాడు కన్నీళ్లు.. నేడు నిండా నీళ్లు
- దేశంలో ఎక్కడ కరువొచ్చినా జనగామలో రాదు
- అత్యధికంగా వరిపండే తాలూకాగా జనగామ
- పల్లా గెలిచిన నెలలోనే చేర్యాల రెవెన్యూడివిజన్
- 'బస్వాపూర్' త్వరలోనే ప్రారంభించబోతున్నం
- భువనగిరిలో ఐటీ పార్క్ పెట్టించే బాధ్యత నాదే
- మంచికి ఓటేస్తేనే మీ భవిష్యత్తుకు భరోసా
- బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- జనగామ, భువనగిరి ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్



పొన్నాల లక్ష్మయ్యకు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి స్వాగతిస్తున్న సీఎం కేసీఆర్. చిత్రంలో జనగామ అభ్యర్థి పల్లా తదితరులు

### చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తా.. ప్రచార ముగింపులో చేర్యాలకు వస్తా: సీఎం


### చేతి గుర్తుకు ఓటేస్తే చెడ్డ తాకులాటలే!

దేశంలో రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ. ఇన్నేండ్లలో కాంగ్రెస్ ఎందుకియ్యలేదు? కాంగ్రెస్ ప్రభుత్వాలున్న చోట 24 గంటల కరెంట్ ఇస్తున్నదా? నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచిన్రు. అక్కడ పంటలన్నీ ఎండిపోతున్నయి. రైతులు ధర్నాలు చేస్తున్నరు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందాలంటే, రైతుల భూములు మరొకరి పాలు కావొద్దంటే, సేఫ్ పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు కావాలంటే.. కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధిచెప్పాలి.

-సీఎం కేసీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): ధరణి వద్దంటున్న, వ్యవసాయానికి మూడుగంటలే కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తాను జీవించి ఉన్నంతకాలం.. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ధరణిని పోనివ్వనని అన్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా దెబ్బతింటామని ప్రజలకు హెచ్చరించారు. ఓటే మన తలరాతను మార్చుతుందని అన్నారు. ఎన్నికలు అనగానే ఆగమాగం › 2వ పేజీలో

- ఎన్నికలకు ముందే గాంధీభవన్‌కు తాళం



నిరసనలు తీవ్రం కావడంతో సోమవారం గాంధీభవన్‌కు తాళం వేసిన దృశ్యం



రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడని ఆరోపిస్తూ గన్‌పార్క్‌లోని అమరుల స్థూపం వద్ద ప్లకార్డులు, నల్లజెండాలతో నిరసన తెలుపుతున్న గద్వాల నాయకులు

# రేవంత్ కాదు..రేటెంత రెడ్డి

## కాంగ్రెస్ నేతల ధ్వజం.. రోజంతా ధర్నాలు

తీవ్రమవుతున్న కాంగ్రెస్ టికెట్ల రగడ.. రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్త జ్వాలలు › 11

టికెట్లు అమ్ముకున్నారంటూ రేవంత్‌పై ఆగ్రహం.. మేడ్చల్ కార్యకర్తల హల్‌చల్.. పాతబస్తీ నేతల ధర్నా

జూపల్లి ప్రెస్‌మీట్ అడ్డగించిన అసమ్మతివాదులు.. అమరుల స్థూపం వద్ద గద్వాల నాయకుల నిరసన

# సారు.. సల్లంగుండాలె!

## మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకాలు.. మళ్లీ కేసీఆరే రావాలంటూ దీవెనలు

అది ఆదివారం (15.10.2023). మధ్యాహ్నం మూడున్నర గంటల సమయం. సిద్దిపేట బస్టాండ్‌లో హైద్రాబాద్ బస్సు ప్లాట్‌ఫాం దగ్గర ఓ అవ్వ కూర్చొని ఉన్నది. పేరు భూమవ్వ. అప్పటికే, సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను విడుదల చేశారు. దీంతో మ్యానిఫెస్టోపై ప్రజాస్పందన ఎలా ఉన్నదో తెలుసుకోవాలనుకొన్నా. అవ్వ దగ్గరికి వెళ్లి జర్నలిస్టును అని చెప్పకుండా ఓ తోటి ప్రయాణికుడిగా పరిచయం చేస్కొన్న. ఆ తర్వాత.. 'అవ్వా.. కేసీఆర్ సారు కొత్త హామీలు ఇచ్చిండు. తెల్సా?' అని అడిగా.. 'ఇప్పుడే.. ఇన్న బిడ్డా. మంచిగున్నయ్!' అని అవ్వ బదులిచ్చింది. 'హామీల్లో ఏది నీకు బాగా నచ్చింది?' అని మళ్లీ ప్రశ్నించా.. కొద్దిసేపు నిశ్శబ్దం. ఆ తర్వాత, అవ్వ కండ్లల్లో నీళ్లు.. 'అవ్వా.. ఏమైంది?' అంటూ కంగారుగా అడిగా. 'ఏం లే బిడ్డా! నాకు పాణం బాగాలేదు. దొడ్డన్నం తింటే అరగదు. బయట కొందామంటే, పిరమాయె. సిన్న అవస్థగాదు. ఇప్పుడు సీఎం సారు.. రేషన్ మీద సన్నబియ్యం ఇస్తా అన్నరు. పాణం లేచి వచ్చినట్టయింది. ఆసరా పింఛన్లతో ఆదుకొన్న సారు.. ఇప్పుడు సన్న బియ్యంపెట్టి ఊపిరి పోస్తుండు. 'మనసున్న మా మంచి పెద్దకొడుకు కేసీఆర్. నూరేండ్లు సల్లగుండాల'ని కొంగుతో కండ్లు తుడుచుకొంటూ దీవెనలిచ్చింది. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల స్పందనను తెలుసుకునేందుకు ప్రయత్నించినప్పుడు అన్ని చోట్లా అందరి నుంచి ఇవే అభిప్రాయాలు వినిపించాయి.

...కథనం 3వ పేజీలో



బీఆర్‌ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోకు సంబంధించిన కథనాన్ని ఆసక్తిగా చదువుతున్న మహిళలు



### గ్యాస్ గోస తప్పుతది

పేద మహిళలకు నెలకు రూ.3 వేలు జీవన భృతిని అందిస్తామని కేసీఆర్ హామీ ఇవ్వటం సంతోషంగా ఉన్నది. మాలాంటి పేదలకు జీవనభృతి ఎంతో ఉపయోగపడుతుంది. రూ. 400 సిలిండర్ నిర్ణయంతో పేదలకు గ్యాస్ కష్టాలు తీరుతాయి.

- వనితమ్మ, మేడ్చల్-మల్కాజిగిరి